తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice
వార్త పత్రిక
30-04-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 89
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- వేసవిలో తాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి
- సాదా బైనామా, ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ వేగవంతం
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

6

# ఇక సర్కారు మెట్రో!

- రేపటినుండి ప్రభుత్వ హస్తగతం
- ఎల్అండ్ టీ, ప్రభుత్వ ఒప్పందాల ప్రక్రియ పూర్తి..
- ఇకనుంచి వందశాతం ఈక్విటీ వాటా హెచ్ఎంఆర్ఎల్‌దే
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మొత్తం రూ.15 వేల కోట్లతో టేకోవర్ ప్లాన్..
- రూ.2 వేల కోట్ల ఈక్విటీ చెల్లింపు
- రూ.13,615 కోట్ల రుణానికి ఐఆర్ఎఫ్‌సీ గ్రీన్ సిగ్నల్
- సేవల్లో అంతరాయం లేకుండా ఎల్అండ్‌టీ ఉద్యోగుల తాత్కాలిక కొనసాగింపు



**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే నడుపుతామన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నెరవేరనుంది. హైదరాబాద్ ప్రజలకు అత్యంత కీలకమైన ఈ రవాణా వ్యవస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి సర్వం సిద్ధమైంది. మే 1 నుండి హైదరాబాద్ మెట్రో రైల్ ఎల్ అండ్ టీ ఆధ్వర్యంలో కాకుండా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడవనున్నది. బుధవారం, గురువారం రెండు రోజుల పాటు ఇందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఏప్రిల్ 30 నాటికి మెట్రో రైలును ప్రభుత్వం తీసుకోవడానికి రూట్ క్లియర్ కావడంతో రేవంత్ రెడ్డి తన పట్టుదలను నెగ్గించుకున్నారు.

**100 శాతం ఈక్విటీ వాటా స్వాధీనం**
హైదరాబాద్ మెట్రో రైలు

మిగతా 2వ పేజీలో..




## ముఖ్యమంత్రిని కలిసిన కొత్త డీజీపీ

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం
- అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి
- భద్రతా వ్యవస్థపై చర్చ

2

## పదో తరగతి ఫలితాలు విడుదల...

- 95.15 శాతం ఉత్తీర్ణత
- బాలికలే మరోసారి ఆధిపత్యం
- ములుగు జిల్లాకు తొలి స్థానం
- వాట్సాప్ ద్వారా ఫలితాల సౌకర్యం



2



- సంక్షేమంపై ప్రభుత్వ దృష్టి
- భట్టి విక్రమార్క ఆదేశాలతో నిధుల పెంపు
- రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిల క్లియరెన్స్
- మెడికల్ బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యం

## ఉద్యోగుల బకాయిలకు ₹1000 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఉద్యోగుల పెండింగ్ బకాయిల

మిగతా 2వ పేజీలో..

## ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

- ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



3



## సింగరేణి ఉద్యోగులకు భారీ బీమా భద్రత

- ఐఓబీతో ఒప్పందం
- ప్రమాద బీమా ₹1.20 కోట్లు... సహజ మరణానికి ₹10 లక్షలు
- ఉద్యోగుల సంక్షేమానికి కీలక ముందడుగు
- కుటుంబాలకు ఆర్థిక భద్రతపై దృష్టి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**
సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేస్తూ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా బ్యాంకులో శాలరీ ఖాతాలు కలిగిన సింగరేణి ఉద్యోగులకు ప్రత్యేక బీమా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు ప్రమాద బీమా కింద ₹1.20 కోట్లు, సహజ మరణ బీమా

మిగతా 2వ పేజీలో..

## ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

- కులమతాల పిచ్చి రేపుతోన్న బీజేపీ
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



2

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 3 నెలల్లో దరఖాస్తుల కొలిక్కి కార్యాచరణ
- పాలేరు ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి

**కూసుమంచి, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**
ప్రజల సమస్యలను వారి గడప వద్దే పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల


మిగతా 2వ పేజీలో..



## మండే కాలం ముందున్నది

మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే

3





## మే 21 నుండి సరస్వతి అంత్య పుష్కరాలు

- పోస్టర్, టీజర్ విడుదల చేసిన మంత్రులు

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్ :**
సరస్వతి నది అంత్య పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి ఛాంబర్‌లో ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబుతో కలిసి అంత్య పుష్కరాల పోస్టర్, అధికారిక టీజర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అంత్య పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజులపాటు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు, పుష్కరాలకు

మిగతా 3వ పేజీలో..



## సబ్ స్టేషన్ల నిర్మాణం ఎలా ?

- స్థలాల సేకరణపై టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ దృష్టి
- ఉస్మానియా ఆసుపత్రిలో కేటాయించిన స్థలంలో అధికారులతో పర్యటన

2

## టెన్త్ ఫలితాల్లో ములుగు అగ్రస్థానం



3



# ఉద్యోగుల బకాయిలకు ₹1000 కోట్లు విడుదల

**మొదటిపేజీ తరువాయి**

కోసం ₹1000 కోట్ల నిధులను విడుదల చేసింది.

గతంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల ప్రకారం నెలకు ₹700 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీని మార్చి 2026 వరకు క్రమంగా అమలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు ఉద్యోగుల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులను ₹1000 కోట్లకు పెంచింది.

ఈ నిర్ణయం ద్వారా ఏప్రిల్ నెలకు సంబంధించిన నిధులను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఈ చర్య పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలన్నింటినీ పూర్తిగా క్లియర్ చేసినట్లు అధికారులు తెలిపారు. వేలాది మంది సీనియర్ పౌరులు తమ రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ చర్య వారికి ఊరట కలిగించింది. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని స్పష్టం అవుతోంది.

అలాగే ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెడికల్ బిల్లులను ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా చెల్లించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు వేగంగా జరుగుతున్నట్లు సమాచారం.

స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య సంబంధిత ఖర్చుల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులు ప్రభుత్వంలో కీలక భాగస్వాములని భావిస్తూ వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుంటోంది. మొత్తానికి ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా సానుకూల స్పందన పొందుతోంది.

# ఇక సర్కారు మెట్రో!

**మొదటిపేజీ తరువాయి**

ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయంతో ఎల్‌అండ్ టీమెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లో ఉన్న 100 శాతం ఈక్విటీ వాటాను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) స్వాధీనం చేసుకోనుంది. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 2 వేల కోట్లు ఎల్ అండ్ టీ కి చెల్లించగా, మిగిలిన రూ. 13 వేల కోట్లను రుణ రూపంలో బదిలీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ ఈ బదిలీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోంది.

**ఆర్థిక, చట్టపరమైన ఒప్పందాలు ఖరారు**

హైదరాబాద్ మెట్రో తొలి దశ స్వాధీనం దిశగా ఆర్థిక, చట్టపరమైన ప్రక్రియలు వేగంగా పూర్తవుతున్నాయి. సుమారు రూ. 13,615 కోట్ల రుణానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ అంగీకరించడంతో టేకోవర్ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ (SPA), ప్రభుత్వ గ్యారంటీ, మరియు అండర్ టేకింగ్ లెటర్ వంటి కీలక అంశాలపై చర్చలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ రుణాన్ని తెలంగాణ ప్రభుత్వం పూచీకత్తుతో 20 ఏళ్లలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం టేకోవర్ వ్యయం సుమారు రూ. 15 వేల కోట్లుగా అంచనా వేశారు.

**సేవల్లో అంతరాయం లేకుండా జాగ్రత్తలు**

మెట్రో నిర్వహణ మార్పు వల్ల ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పనిచేస్తున్న ఎల్ అండ్ టీ ఉద్యోగులను తాత్కాలికంగా కొనసాగించాలని నిర్ణయించింది. అలాగే నిర్వహణలో సాంకేతిక లోపాలు తలెత్తకుండా నిపుణుల సలహాలను వినియోగించుకోనుంది. ఎల్ అండ్ టీ నుంచి వాటాలను కొనుగోలు చేసే ఒప్పందంపై సంతకాల ప్రక్రియ ముగియగానే, పీపీపీ పద్ధతిలో 8 ఏళ్ల 5 నెలల పాటు సాగిన నిర్వహణ పూర్తిగా ముగిసి, వంద శాతం ప్రభుత్వ ఆధీనంలోకి వస్తుంది.



**సీఎం రేవంత్ రెడ్డి పట్టుదల**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మెట్రో విస్తరణ విషయంలో ఎల్‌అండ్ టీ సంస్థతో అవగాహన కుదరకపోవడం వల్ల, లాభాల్లో ఉన్న ఈ సంస్థను ప్రభుత్వమే నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ముందుకు సాగారు. నిధుల సమీకరణ మరియు రుణ మంజూరు విషయంలో నిరంతరం సమీక్షలు నిర్వహించి అడ్డంకులను తొలగించారు. ఫలితంగా, మే 1 నుంచి సాంకేతికంగా మెట్రో అన్ని కార్యకలాపాలు హెచ్‌ఎంఆర్‌ఎల్ పరిధిలోకి రానున్నాయి. ప్రజా ప్రభుత్వంలో ఇకపై 'ప్రభుత్వ మెట్రో' నడవనుండటం నగర రవాణా రంగంలో ఒక నూతన అధ్యాయం.



# సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ప్రజాదర్బార'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన న్యాయబద్ధమైన దరఖాస్తులన్నింటినీ మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించామన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మ□డు క్లస్టర్లుగా విభజించి ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం మనిషికి ఆధార్ లాగే ప్రతీ భూమికి 'భూధార' నంబర్ ఇస్తున్నామని, కూసుమంచి మండలంలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ పురోగతి నిబట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బిల్లులు జమ చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం మే 4న ఖమ్మంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 80కిపైగా కంపెనీలు ఇందులో పాల్గొంటాయని తెలిపారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామంటూ నిధులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. భూసేకరణ వంటి పెండింగ్ అంశాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించామని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కొత్త డీజీపీ

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం
- అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి
- భద్రతా వ్యవస్థపై చర్చ

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్**

రాష్ట్ర కొత్త డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ హైదరాబాద్‌లోని సమగ్ర కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సీవీ ఆనంద్‌కు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించినట్లు సమాచారం.

పోలీసు వ్యవస్థ పనితీరు, భద్రతా ఏర్పాట్లు, ఆధునిక సాంకేతిక వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీ ఆనంద్ కూడా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ భేటీతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో కొత్త దిశలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రతను కాపాడే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.





# సబ్ స్టేషన్ల నిర్మాణం ఎలా ?

- స్థలాల సేకరణపై టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ దృష్టి
- ఉస్మానియా ఆసుపత్రిలో కేటాయించిన స్థలంలో అధికారులతో పర్యటన

**తెలంగాణ బ్యూరో సిరి న్యూస్ :**

జంట నగరాల్లో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌తో ఉన్న సబ్ స్టేషన్లు ఓవర్ లోడ్‌తో ఆందోళన కలిగిస్తున్నాయి. నగరంలో కొత్త సబ్ స్టేషన్లు నిర్మించడానికి నిధులు ఉన్నప్పటికి స్థలాల సమస్య వెంటాడుతుంది. ఈ నేపథ్యంలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ నగరంలో మరిన్ని సబ్ స్టేషన్ల నిర్మాణ అవశ్యకతను గుర్తించారు. ఈ మేరకు స్టలాల సేకరణపై ప్రత్యేక దృష్టిసారించారు. ఒక వైపు విద్యుత్ సంస్థలో సీనియర్ ఇంజనీర్లను స్థలాల సేకరణ విషయంలో అప్రమత్తం చేస్తున్నారు. మరో వైపు రెవెన్యూ అధికారులతో సైతం సంప్రదింపులు చేస్తున్నారు. ఇందులో భాగంగా సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో సబ్ స్టేషన్ కోసం కేటాయించిన స్థలాన్ని సీఎండీ జితేష్ వి పాటిల్ బుధవారం పరిశీలించారు. సీఎండీ వెంట మెట్రో జోన్ సీఈ బిక్షపతి, రంగారెడ్డి జోన్ సీఈ పాండ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

# ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

- కులమతాల పిచ్చి రేపుతోన్న బీజేపీ
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్‌లో పార్టీ నూతన కార్యాలయ భవనానికి మహేష్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని, దేశం మొత్తం ఆయన వైపు చూస్తోందని అన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కు తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో నలుగు లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.






# సింగరేణి ఉద్యోగులకు భారీ బీమా భద్రత

**మొదటిపేజీ తరువాయి**

కింద ₹10 లక్షల వరకు భద్రత లభించనుంది. ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మార్గదర్శకత్వంలో డైరెక్టర్ గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవతో ఈ ఒప్పందం సాధ్యమైంది. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా జీఎం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత, వారి కుటుంబాల సంక్షేమం సింగరేణి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. ఈ ఒప్పంద పత్రాలపై సింగరేణి, బ్యాంకు ప్రతినిధులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీనియర్ అధికారులు, సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొత్తానికి ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా సింగరేణి తీసుకున్న ఈ చర్య సానుకూల స్పందన పొందుతోంది. కార్మిక సంక్షేమంలో ఇది మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# పదో తరగతి ఫలితాలు విడుదల

- 95.15 శాతం ఉత్తీర్ణత
- బాలికలే మరోసారి ఆధిపత్యం
- ములుగు జిల్లాకు తొలి స్థానం
- వాట్సాప్ ద్వారా ఫలితాల సౌకర్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్**

తెలంగాణలో పదో తరగతి పరీక్షల ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఫలితాలను సీనియర్ నేత కే కేశవరావు ప్రకటించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, బాలురు 94.07 శాతంతో కొంత వెనుకబడ్డారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల 28 వేల 239 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాల వారీగా చూస్తే ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచింది. మరోవైపు హైదరాబాద్ జిల్లా 89.23 శాతంతో అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషంగా మారింది.

మీడియం వారీగా ఫలితాలను పరిశీలిస్తే ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు 95.86 శాతంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. తెలుగు మాధ్యమంలో 89.14 శాతం, ఉర్దూ మాధ్యమంలో 86.71 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది విద్యాశాఖ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా గ్రేడ్‌ల బదులు, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలను తెలుసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోవడానికి 80969 58096 నంబర్‌కు "హాయ్" అని సందేశం పంపితే సరిపోతుంది. అంతేకాకుండా అధికారిక వెబ్‌సైట్లలో కూడా మార్కుల మెమోలను పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. ఫలితాలపై రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం రేపటి నుంచి మే 15 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అదనపు పరీక్షలను జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనుండగా, పరీక్ష ఫీజు చెల్లింపునకు మే 14 చివరి తేదీగా నిర్ణయించారు.






## మే 21 నుండి సరస్వతి అంత్య పుష్కరాలు

**మొదటిపేజీ తరువాయి**

రూ.30.63 కోట్లతో 162 అభివృద్ధి పనులను చేపట్టామని, భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామని వివరించారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు పుష్కర స్నానం, స్వామి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అంత్య పుష్కరాలకు 30 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సరస్వతి ఆది పుష్కరాలు (మే 15, 2025 నుండి మే 26, 2025), సమ్మక సారలమ్మ జాతర నిర్వహణకు అవకాశం వచ్చిందని, వీటిని అత్యంత ఘనంగా నిర్వహించామని అన్నారు. ఇప్పుడు సరస్వతి అంత్య పుష్కరాలు, వచ్చే సంవత్సరం రానున్న గోదావరి పుష్కరాలకు పనులను కూడా ప్రారంభించామని తెలిపారు. మంత్రిశ్రీధర్ బాబు మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాల కోసం భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. పది రోజుల ముందే పుష్కరాల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య కలగకుండా పోలీసు యంత్రాంగం, ఇతర శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు. కాళేశ్వరం దేవస్థానం పునర్నిర్మాణానికి రూ.198 కోట్లను కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ ఈ పుష్కరాలను కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు, మొదటి రోజు ఉదయం 5.43 గంటలకు ప్రారంభ పుష్కర స్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజేంద్ర సరస్వతీ స్వామి చేస్తారని తెలిపారు. గవర్నర్‌ను ఆహ్వానించామని తెలిపారు. ప్రతి రోజూ ఒక పీఠాధిపతి ఉదయం పుష్కర స్నానం చేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి రోజూ త్రివేణి సంగమం వద్ద సాయంత్రం 6.30గంటలకు కాశీ పండిట్‌లు హారతి నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, కాళేశ్వర ఆలయ ట్రస్ట్ చైర్మన్ మోహన్ శర్మ, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో ములుగు అగ్రస్థానం



- **మంత్రి సీతక్క హర్షం**
- **జిల్లా యంత్రాంగానికి, టీచర్లకు, విద్యార్థులకు అభినందనలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన గురువులకు, అలాగే పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన అప్పటి జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, జిల్లా యంత్రాంగం, విద్యా శాఖ అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. ములుగు జిల్లా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. ఇది జిల్లాస్థాయిలో సమన్వయంతో చేసిన కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో మొత్తం ఉత్తీర్ణత శాతం 95.15 శాతంగా నమోదు కావడం సంతోషకరమని తెలిపారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణతతో ముందంజలో ఉండగా బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 5,731 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని సూచిస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు. సంక్షేమ పాఠశాలల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం ప్రభుత్వ పథకాల ఫలితమని తెలిపారు. పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు అందుతున్న నాణ్యమైన విద్య వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

- **ప్రతిపాదనలు సిద్ధం చేశాం**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**

ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. వఅశ్రీ మీడియాతో బుధవారం మాట్లాడుతూ తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చాయని, ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతికూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలని, ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలని, బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపలికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలిలని సూచించారు. బ్యారేజ్‌ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలన్నారు. సీడబ్ల్యూపీఆరఎస్ డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. పునరుద్ధరణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలి అని మంత్రి ఉత్తమ్‌కుమార్ అధికారులను ఆదేశించారు.

# మండే కాలం ముందున్నది

- **మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**



రాష్ట్రంలో భానుడు ప్రచండ భానుడిగా మారాడు. రోహిణి కార్తె రాకముందే నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండల ధాటికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. మేలో మరింత తీవ్రంగా ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అక్కడక్కడా జల్లులు కురుస్తున్నా రాష్ట్రంలో పలుచోట్ల చండ ప్రచండంగా ఎండలు మండుతున్నాయి. దీంతో ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన ఎండలు, వడగాలుల ధాటికి ప్రజలు అల్లాడిపోతున్నారు. దీంతో జనసంచారం లేక రహదారులన్నీ కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నది. ఈమేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత ప్రమాదస్థాయికి చేరినట్టు హెచ్చరించింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా 12 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది. 2016 ఏప్రిల్ 26న మంచిర్యాల జిల్లా దండేపల్లిలో నమోదైన 48.8 డిగ్రీల తర్వాత ఈ నెలలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత అని పేర్కొన్నది. దీంతో ఆదిలాబాద్, నిర్మల్, పెద్దపల్లి, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని వివరించింది. ప్రజలకు బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా, బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ఉష్ణోగ్రతలు గరిష్ఠ [illegible]థయికి చేరుకోవడంతో దిల్లీ సహా 21 రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ పలు కీలక సూచనలు చేసింది. వృద్ధులు, గర్భిణులు, పిల్లలతోపాటు ఉపాధి హామీ కూలీలపై ఈ ఎండల ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించింది. అలాంటి వారి రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించింది. 2019 నుంచి 2023 మధ్య కాలంలో వడదెబ్బ వల్ల 3,712 మంది మరణించినట్టు గుర్తుచేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హీట్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి బలహీనవర్గాలకు మంచినీరు, ఆశ్రయం, వైద్య సహాయం అందించాలని సూచించింది.

## మేము చేయని ప్రజా పోరాటం లేదు

- **మంత్రి పదవి కావాలని ఎప్పుడూ అడగలేదు**
- **ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 29: సిరి న్యూస్**



రాష్ట్రంలో టీజేఎస్ పాల్గొనని ప్రజా పోరాటాలు లేవని ఆ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రాజకీయ వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతిచ్చామన్నారు. మంత్రులం, ఎమ్మెల్యేలం కావాలని మాకు లేదు.. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు. అవసరమైనప్పుడు ప్రజలకు తోడుగా ఉన్నాం.. మే 12న జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'తాము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం.. ఈసారి తమ పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని, ఇంట్లోనే ఫోన్ పెట్టి జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు అని, భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది అని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజలకు దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం.. ప్రజలే మారాలి అని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నారన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని, తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజకవర్గాలను ఎంచుకుని పనిచేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

## శోభా ఫౌండేషన్ జాబ్ మేళా అభినందనీయం


- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**

నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ డాక్టర్ శోభా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాదిమంది యువతకు ఉపాధి మార్గాలు దొరకడం సంతోషకరమన్నారు. బుధవారం జరిగిన జాబ్ మేళాలో ఇంజినీరింగ్, గ్రాడ్యుయేషన్, ఫార్మసీ, పారా మెడికల్ వంటి వివిధ రంగాల నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇక్కడే ఆఫర్ లెటర్లు అందజేశారు. ఉద్యోగాల కోసం ఎక్కడెక్కడో వెతుక్కునే బదులు ఇటు యువతకు, అటు కంపెనీలకు ఒకే వేదికపై పరిష్కారం లభించింది. నేటి యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు లేదా పబ్లిక్ సెక్టార్ మీదనే ఆధారపడకుండా తమ ప్రతిభతో స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ ప్రదాతలుగా మారాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి పథకాలతో యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'ముద్రా యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అపారమైన అవకాశాలు కల్పించిందని, ఉద్యోగాల కోసం వేచి చూసే స్థాయి నుంచి ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి దేశ యువతను ఎదిగేలా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

# డీహైడ్రేషన్.. తేలిగ్గా తీసుకోవద్దు

- **ఎండలు పెరిగితే కిడ్నీలకే మొదటి దెబ్బ**
- **వేసవిలో కిడ్నీ రాళ్లు, మూత్ర ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నాయి**
- **తీవ్రమైన మూత్రపిండ సమస్యలకు దారితీసే ప్రమాదం**
- **కేర్ హాస్పిటల్స్ వైద్యుల సూచనలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 సిరి న్యూస్:**

వేసవి కాలం అంటే చాలామందికి గుర్తొచ్చేది దాహం, అలసట, వడదెబ్బ. కానీ ఎండల తీవ్రత వల్ల మౌనంగా దెబ్బతినే అవయవాల్లో కిడ్నీలు ముందుంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. యేటా ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ కిడ్నీ రాళ్లు, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు, మూత్రంలో మంట, మూత్రం తగ్గిపోవడం, నడుముపక్క భాగంలో తీవ్రమైన నొప్పి వంటి సమస్యలతో హాస్పిటల్స్‌కు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోందని యూరాలజిస్టులు చెబుతున్నారు. వేసవిలో చెమట రూపంలో శరీరం అధికంగా నీటిని కోల్పోతుంది.. అదే సమయంలో తగినంత నీరు తాగకపోతే శరీరంలో నీటి శాతం తగ్గిపోవడంతో మూత్రం సాంద్రత పెరుగుతుంది.. ఈ పరిస్థితిలో మూత్రంలో ఉండే కాల్షియం, ఆక్సలేట్, యూరిక్ యాసిడ్ వంటి ఖనిజాలు స్ఫటికాలుగా మారి క్రమంగా కిడ్నీ రాళ్లుగా రూపాంతరం చెందుతాయి.. అని కేర్ హాస్పిటల్స్ వైద్యులు చెబుతున్నారు.

### యూరాలజీ కేసుల్లో పెరుగుదల

**– డాక్టర్ నవీన్ కుమార్, సీనియర్ కన్సల్టెంట్, యూరాలజిస్టు అండ్ ఆండ్రాలజిస్ట్, మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్**

వేసవి ప్రారంభమైన తర్వాత యూరాలజీ కేసుల్లో పెరుగుదల చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా కిడ్నీ రాళ్లు, యూరిన్ ఇన్‌ఫెక్షన్లు, మూత్రంలో మంట, తీవ్రమైన ఫ్లాంక్ పెయిన్‌తో రోగులు ఎక్కువగా వస్తుంటారు. చాలామంది ఇది ఒక్క రోజులో వచ్చే సమస్య అనుకుంటారు. కానీ పదేపదే డీహైడ్రేషన్‌కు గురవడం, తగినంత నీరు తాగకపోవడం వల్ల ఈ సమస్య క్రమంగా పెరుగుతుంది.

### వందమందిలో 12 మందికి కిడ్నీ రాళ్ల సమస్య వచ్చే అవకాశం

**– డాక్టర్ వేణు మన్నే, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్**

దేశంలో ప్రతి వందమందిలో సుమారు 12 మందికి జీవితంలో ఏదో ఒక సమయంలో కిడ్నీ రాళ్ల సమస్య వచ్చే అవకాశముందని అధ్యయనాలు చెబుతున్నాయి. వేడి ఎక్కువగా ఉండే రాష్ట్రాల్లో ఈ సమస్య మరింత అధికంగా కనిపిస్తోంది. కిడ్నీలో రాళ్లకు కేవలం నీళ్లు తక్కువ తాగడం మాత్రమే కారణం కాదు. వేసవిలో అధిక ఉప్పు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్స్, చల్లని పానీయాల పేరుతో అధికంగా సాఫ్ట్‌డ్రింక్స్ తీసుకోవడం, బయట ఫుడ్ ఎక్కువగా తినడం వంటివి దోహదపడతాయి.

### మూత్రనాళ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం కూడా పెరుగుతుంది

కిడ్నీ రాళ్లతోపాటు వేసవిలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం కూడా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నీరు తక్కువగా తాగడం వల్ల మూత్రం పరిమాణం తగ్గి బ్యాక్టీరియా శరీరం బయటకు వెళ్లకుండా నిల్వ ఉండటంతో ఇన్‌ఫెక్షన్లు పెరుగుతాయి. ముఖ్యంగా మహిళలు, డయాబెటిస్ ఉన్నవారు, ప్రోస్టేట్ సమస్యలున్న పురుషులు, గతంలో తరచూ యూరిన్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినవారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంకో పెద్ద సమస్య ఏమిటంటే చాలామంది దాహం వేసినప్పుడు మాత్రమే నీళ్లు తాగడం. వైద్యుల ప్రకారం దాహం వేయడం అంటే శరీరం అప్పటికే డీహైడ్రేషన్‌లోకి వెళ్లిందనే సంకేతం. అలాగే టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్, ప్యాకెట్ జ్యూసులు తాగితే సరిపోతుందని అనుకోవడం కూడా తప్పు. హైడ్రేషన్‌కు అసలు ప్రత్యామ్నాయం నీళ్లే. కెఫిన్, అధిక చక్కెర ఉన్న పానీయాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ మరింత పెరగవచ్చు. పైగా అవి కొన్ని సందర్భాల్లో స్టోన్ ఫార్మేషన్‌కు దారితీసే మెటబాలిక్ మార్పులను కూడా ప్రోత్సహిస్తాయి అని డాక్టర్ నవీన్ కుమార్ స్పష్టం చేశారు.

వైద్యులు హెచ్చరిస్తున్న లక్షణాలు ఇవి

నడుము లేదా పక్క భాగంలో ఆకస్మికంగా వచ్చే తీవ్రమైన నొప్పి.. మూత్రంలో మంట లేదా రక్తం కనిపించడం.. మూత్రం తగ్గిపోవడం.. తరచూ మూత్రం రావడం.. జ్వరం, వాంతులు, అలసట.. కడుపు దిగువ భాగంలో ఒత్తిడి లేదా నొప్పి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి మరింత క్లిష్టమై అత్యవసర చికిత్స అవసరమయ్యే స్థితి రావచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### వేసవిలో కిడ్నీలను కాపాడుకోవాలంటే..

దాహం వేయకముందే నీళ్లు తాగాలి. బయటకు వెళ్తే వాటర్ బాటిల్ తప్పనిసరిగా వెంట పెట్టుకోవాలి. ఎండలో పని చేసే వారు మరింత ఎక్కువ నీళ్లు తీసుకోవాలి. పుచ్చకాయ, దోసకాయ, ముసంబి, కొబ్బరి నీరు వంటి నీటి శాతం అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి. అధిక ఉప్పు, ప్యాకెట్ ఫుడ్స్, సాఫ్ట్‌డ్రింక్స్ తగ్గించాలి. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. వేసవిలో వచ్చే కిడ్నీ రాళ్లు, యూరిన్ ఇన్‌ఫెక్షన్లలో చాలావరకు పూర్తిగా నివారించగలిగేవే. సరైన హైడ్రేషన్, సమయానికి చికిత్స కిడ్నీలను పెద్ద ప్రమాదాల నుంచి కాపాడగలవు అని వైద్యులు చెబుతున్నారు.

# నన్ను ఎప్పుడు బాగు చేస్తారు?

- కానుకుంట రోడ్డే ప్రశ్నిస్తోంది
- నిధుల మంజూరి పై వాదనలు కాదు
- పనులు పూర్తి చేయాలంటూ ప్రజల డిమాండ్



**గుమ్మడిదల, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**

పదిమందికి ఉపయోగపడే పని ఎవరు చేశారన్నది కాదు. నిజంగా పని జరిగిందా లేదా అన్నదే ముఖ్యం. ఎన్నో సంవత్సరాలుగా అధ్వాన స్థితిలో ఉన్న నన్ను ఎప్పుడు బాగు చేస్తారు? అని కానుకుంట రోడ్డే ప్రశ్నిస్తున్నట్లుగా పరిస్థితి నెలకొంది. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గత కొన్ని సంవత్సరాలుగా దారుణ స్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణించడం నరకయాతనగా మారింది. గుంతలతో నిండిపోయిన రోడ్డుపై నిత్యం ప్రయాణించే వారు శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్నిసార్లు ప్రమాదాలకు గురైన సందర్భాలు చాలా ఉన్నాయని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డుకు నిధుల మంజూరి పై ఒకరిపై ఒకరు వాదనలు**

ఇటీవల ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయడంపై ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల మధ్య పోటాపోటీగా వాదనలు సాగుతున్నాయి. మేమే మంజూరు చేయించాం అంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నా ప్రజలు మాత్రం మాకు ఎవరు మంజూరు చేయించారు అన్నది కాదు పనులు ఎప్పుడు మొదలై ఎప్పుడు పూర్తవుతాయి అన్నదే ముఖ్యం అని స్పష్టం చేస్తున్నారు. రోడ్డు అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ప్రజలు ప్రధాన పార్టీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పటికీ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని కోరుతున్నారు. రహదారి పరిస్థితి చూస్తే ప్రయాణం కష్టసాధ్యంగా మారిందని అత్యవసర సేవలు కూడా ఆలస్యం అవుతున్నాయి. ఇక ముందు వచ్చే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే పనులకు బ్రేక్ పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం ముగిసేలోపే పనులు ప్రారంభించకపోతే మరింత ఆలస్యం అవుతుందని భావిస్తున్నారు.

**నిధులు ఎవరు మంజూరు చేశారు అన్నది కాదు**

కానుకుంట రోడ్డు మరమ్మత్తులకు నిధులు ఎవరు మంజూరు చేయించారో చెప్పుకోవడం కాదు నన్ను బాగు చేసి ప్రజలకు సౌకర్యంగా మార్చండి అని కానుకుంట రోడ్డే తన గోడును వినిపిస్తుంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**క్రెడిట్ ఎవరిది అన్నది ముఖ్యం కాదు పనులు త్వరగా ప్రారంభించాలి**

కానుకుంట రోడ్డుపై ప్రయాణించే గ్రామాల ప్రజలు ఒకే మాట చెబుతున్నారు. పనులు త్వరగా ప్రారంభించాలి నాణ్యతతో పూర్తి చేయాలి. ఎవరికి క్రెడిట్ అన్నది పక్కన పెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించడం మీద దృష్టి పెట్టాలని కోరుతున్నారు. కానుకుంట రోడ్డు పనులు త్వరగా పూర్తి అయితే, అది కేవలం ఒక రోడ్డు కాదు. అది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే మార్గం అవుతుంది. ఇప్పటికైనా నాయకులు మాటలకే పరిమితం కాకుండా, పనులతో ముందుకు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# టెన్త్ ఫలితాల్లో 'సెయింట్ ఆంథోనీస్' ప్రభంజనం

- రాష్ట్రస్థాయి మార్కులతో అదరగొట్టిన విద్యార్థులు
- 500కి పైగా మార్కులు సాధించిన 225 మంది..
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషితో విజయం సాధ్యమైంది
- డైరెక్టర్ ఈ. విజయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఈ. అరుణారెడ్డి అభినందనలు




**సంగారెడ్డి, (సిరి న్యూస్):**

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన పి. ఇందూజ, సయ్యదా సామియా మెహరీన్ ఇద్దరూ 592 మార్కులు సాధించి టాప్ స్థానాన్ని దక్కించుకున్నారు. అజ్కియా నాజ్నీన్ 590 మార్కులు సాధించగా, అఫిఫా మెహివీన్, మీనాసిర్వి 585 మార్కులు, బోయిని శృతి 584, చెర్ల శ్రీనిక 583, బొడ్డుల వేదశ్రీ 582, వాణి శ్రీ సత్య 581 మార్కులు సాధించారు. అలాగే తమ్మలి ప్రణవచరణ్, ఎన్. సంజన, సైదా ఫైజా ఉన్నిసా తలా 580 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 225గా నమోదైంది. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఈ. విజయ్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ ఈ. అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ. జయబాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కి శెట్టి అభినందించారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులను కూడా పాఠశాల యాజమాన్యం ప్రశంసించింది. సంస్థ అధినేత డాక్టర్ ఈ. సలోమోన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

# మాక్ సొసైటీ చెట్ల నరికివేత కేసు

- సర్దుబాటు ప్రయత్నాల నీడలో సంచలనం
- నోటీసుల తర్వాత కొత్త ట్విస్ట్
- "సెటిల్‌మెంట్" యత్నాలపై ఆరోపణలు
- బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తిపై బేరసారాల ప్రచారం






**రామచంద్రపురం, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**

మాక్ సొసైటీ పార్క్‌లో చెట్ల తొలగింపు ఘటన కొత్త మలుపులు తిరుగుతూ వివాదాస్పదంగా మారుతోంది. అనుమతి లేకుండా చెట్లు నరికిన ఘటనపై అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.తాజాగా, ఈ అంశాన్ని సర్దిచేయాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని సమాచారం. స్థానికుల వాదనల ప్రకారం, రామచంద్రపురానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన ఓ వ్యక్తి ద్వారా సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది.అదేవిధంగా, ఆ వ్యక్తి "నేనే చూసుకుంటా" అంటూ సభ్యులతో చర్చలు జరిపినట్లు, కొంతమంది నాయకుల సహాయంతో అధికారులను సంప్రదించి కేసు నమోదు కాకుండా చూడాలన్న యత్నాలు జరిగాయన్న ప్రచారం కొనసాగుతోంది.ఈ పరిణామాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి హానికరమైన ఇలాంటి ఘటనల్లో ఎలాంటి ఒత్తిడులు లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అయితే, ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. సంబంధిత అధికారుల స్పందనతో పాటు, ఈ వ్యవహారానికి సంబంధించిన వ్యక్తుల వివరణ కూడా వెలువడాల్సి ఉంది.చెట్ల తొలగింపు వివాదం... ఇప్పుడు సర్దుబాటు ఆరోపణల దాకా చేరడం చర్చనీయాంశంగా మారింది.



# సైబర్ మాయగాళ్ల వలలో పడవద్దు

- డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరిస్తే నమ్మకండి..
- పోలీసుల విచారణ వీడియో కాల్‌లో ఉండదు
- మహిళల భద్రతే మా ప్రాధాన్యత..
- అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి

**సంగారెడ్డి, ఏప్రిల్ 29 (సిరి న్యూస్)**

మహిళలు, బాలికలు తమపై జరిగే వేధింపులకు వ్యతిరేకంగా మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే న్యాయం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలోని ఎం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసు, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై అదనపు ఎస్పీ తీవ్రంగా స్పందించారు. ఏ పోలీసు అధికారి కూడా వీడియో కాల్ ద్వారా విచారణ చేయరని, అసలు చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పద్ధతే లేదని స్పష్టం చేశారు. విద్యావంతులే ఎక్కువగా అత్యాశకు లోనై సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే గోల్డెన్ అవర్లోపు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందే అవకాశం ఉంటుందని సూచించారు. యువత సరదాగా ప్రారంభించే మాదకద్రవ్యాల అలవాటు చివరకు జీవితాన్ని నాశనం చేసే వ్యసనంగా మారుతుందని హెచ్చరించారు. బాలల రక్షణపై మాట్లాడుతూ.. పోక్సో కేసులను పోలీసు శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని తెలిపారు. నేరం జరిగినప్పుడు సమాచారం అందించని వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని గుర్తు చేశారు. ఏదైనా ఆపద కలిగితే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656772 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇతర పోలీస్ అధికారులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 'అందోలు'లో పది ఫలితాలు భేష్

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభ



మహ్మద్ రెహాన్



రిదియా

**జోగిపేట, ఏప్రిల్ 29, (సిరి న్యూస్ ):**



ఎస్.జరాద్‌రాజ్

అందోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఎస్ఎస్‌సీలో మంచి ఫలితాలు సాధించారు. మండలంలోని జోగిపేట (బాలుర), జోగిపేట(బాలికల), అందోలు (బాలురు), అందోలు (బాలికలు) డాకూరు, పోసానిపేట, తాలెల్మ, అక్సాన్‌పల్లి ఉన్నత పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు సాధించగా, నేరడిగుంట పాఠశాలలో 98.36 శాతం, కన్‌సాన్‌పల్లి పాఠశాలలో 94.29 శాతం ఫలితాలు సాధించారు. మండల స్థాయిలో డాకూరు ఉన్నత పాఠశాలకు చెందిన మహ్మద్ రెహాన్ 582 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉండగా, జోగిపేటకు చెందిన ఎస్.జరాద్‌రాజ్ 574 మార్కులు సాధింది ద్వీతీయ స్థానంలో ఉన్నాడు, జోగిపేటలోని సాయి కృష్ణవేణి పాఠశాలకు చెందిన ఏ.రిదిమ 584 మార్కులు సాధించి ప్రైవేట్ పాఠశాలల్లో టాపర్‌గా నిలిచింది. అందోలు మండలంలో ఎస్ఎస్‌సీలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అందోలు మండల విద్యాధికారి బండి కృష్ణ, జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్యలు అభినందించారు.

**టాపర్ గా సాయి కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని రిదియా**

జోగిపేట పట్టణంలోని పాఠశాలల్లో సాయి కృష్ణ వేణి పాఠశాలకు చెందిన అల్లాదుర్గం రిదియా అనే విద్యార్థిని పదవతరగతి పరీక్షా ఫలితాల్లో 584 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాలలో కొత్త హరిప్రియ 563, వడ్ల హరి 580, ఎ.నందిని 580, వడ్ల జాష్నవ్ 579 మార్కులు సాధించారు.

## ఎస్ ఎస్ బీలో ఉద్యోగాల జాతర

### ఎస్ ఐ, కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల
### కేంద్ర కొలువులకు ఇది సువర్ణావకాశం
### రిజర్వేషన్ల వారీగా పోస్టుల కేటాయింపు..
### ఆన్ లైన్ లో దరఖాస్తుల ప్రక్రియ
### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్

**సంగారెడ్డి, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**



కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగమైన సశస్త్ర సీమ బల్ (ఎస్ఎస్బీ)లో 2025 సంవత్సరానికి గాను పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ పిలుపు నిచ్చారు. ఈ నోటిఫికేషన్ ద్వారా సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రిజర్వేషన్ నిబంధనల మేరకు పోస్టులు కేటాయించబడతాయని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, వయస్సు పరిమితిని నోటిఫికేషన్ ఆధారంగా సరిచూసుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ www.recruitment.ssb.gov.in లేదా https://ssb.gov.in సందర్శించి దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం మరియు పరీక్షల తేదీలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. యూనిఫామ్ సర్వీసుల్లో చేరాలనే లక్ష్యం ఉన్న అభ్యర్థులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఎస్పీ కోరారు.

## పది ఫలితాల్లో సరస్వతి కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభ

### పాఠశాలలో ఆనంద వాతావరణం



**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్29(సిరి న్యూస్)**

పదో తరగతి 2026 ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని సరస్వతి కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమిత్ర ప్రభాకర్ కొనియాడారు. బుధవారం విడుదలైన ఈ ఫలితాల్లో స్కూల్ విద్యార్థిని ఎం. సోనా 575 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, కె. రితికా 571 మార్కులతో ద్వితీయ స్థానం, బి. శివాత్మిక 569 మార్కులతో తృతీయ స్థానం పొందారు. హుదా తబస్సుం 562 మార్కులతో మంచి ఫలితాన్ని నమోదు చేసింది.విద్యార్థుల ఈ విజయంపై ప్రిన్సిపాల్ సుమిత్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రీవిద్య, ఉపాధ్యాయులు పద్మలత, జమీల్, పోచయ్య, విజయిత, చాందిని, సృజన మరియు దత్త కుమార్ విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కరస్పాండెంట్ కె. ప్రభాకర్, ప్రిన్సిపాల్ కె. సుమిత్ర విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను సత్కరించి అభినందనలు తెలిపారు. పాఠశాలలో ఈ విజయోత్సవం సందర్భంగా ఆనంద వాతావరణం నెలకొంది.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 100







**కుల్చారం ఏప్రిల్ 29,( సిరి న్యూస్)**

% పదవ తరగతి పరీక్షలోమండల కేంద్రమైన కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల GV పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో59 పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించగా దీంట్లో 500 పైగా మార్కులు సాధించినవారు పావని 565. సాయి పూజ 563. వైష్ణవి 558. నిక్షిత 549. అపర్ణ 549 ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు

## జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

- ఎమ్మెల్యే జిఎంఆర్
- స్వీయ నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం
- ప్రజల సహకారం లేకుండా పూర్తి గణాంకాలు సాధ్యం కాదు
- యాప్ ద్వారా కూడా నమోదు చేసుకునే అవకాశం
- అందించే వివరాలు పూర్తిగా భద్రం




**రామచంద్రపురం (పటాన్చెరు), ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**

దేశ పురోగతికి జనగణన అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఇందులో తప్పని సరిగా పాల్గొనాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం పటాన్చెరులోని తన నివాసంలో స్వీయ నమోదు ప్రక్రియను ప్రారంభించిన ఆయన, తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఖచ్చితమైన గణాంకాలు ఉంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన సంక్షేమ పథకాలను రూపొందించగలవని తెలిపారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో ఈ ప్రక్రియ మరింత సులభతరమైందన్నారు.ప్రజలు యాప్ ద్వారా స్వీయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని, అలాగే అధికారులు ఇంటింటికీ వచ్చినప్పుడు పూర్తి వివరాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.జనగణన ద్వారా బడుగు, బలహీన వర్గాల జీవన పరిస్థితులు, విద్యా స్థాయి, వెనుకబాటుతనం వంటి అంశాలపై స్పష్టమైన సమాచారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా భద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏఆర్వో అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 573 మార్కులు సాధించిన స్పందన

**కొల్చారం ఏప్రిల్ 29 (సిరి న్యూస్)**



కొల్చారం మండల వ్యాప్తంగా 11 పాఠశాలలకు గాను 237 మంది బాలురు మరియు 337 మంది బాలికలు మొత్తం 574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా, 232 మంది బాలురు 336 మంది బాలికలు మొత్తం 568 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు.మండల వ్యాప్తంగా 11 పాఠశాలకు గాను ఎనిమిది పాఠశాలలు 100కు 100% ఉత్తీర్ణత సాధించారు.మండలంలో మొదటి ర్యాంకు సాధించిన స్పందన (576) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట విద్యార్థిని మండల విద్యాధికారి గారు అభినందించారు. అదేవిధంగా మండలంలో వంద శాతం ముత్తిరిత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో అగ్నిప్రమాదం

### అనుమాన స్పందగా స్టోర్ రూమ్ దగ్ధం..

**హత్నూర, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్టోర్ రూమ్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి స్టోర్ రూమ్ లో ఉన్న పుస్తకాలు , టేబుల్ లు అంటుకున్నాయి. ఈ ఘటనలో స్టోర్ రూమ్ కు ఉన్న కిటికీలు ,తలుపులు ఉన్న పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీ నష్టం సంభవించినట్లు తెలుస్తుంది.పాఠశాల భవనం స్లాబ్ పూర్తిగా మంటలతో శిథిలా వ్యవస్థకు చేరి పేల్చులు ఉషి పడుతున్నాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు.వేసవి కాలం కావడం తో పాఠశాలకు సెలవులు ఉండటం వలన విద్యార్థులు లేక పోవడంతో పెద్ద పేను ప్రమాదం తప్పింది.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**వెల్దుర్తి ఏప్రిల్ 29,( సిరి న్యూస్ ):**



పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తి విద్యార్థులు సాధించిన అద్భుత విజయానికి గ్రామస్తులు అభినంది స్తున్నారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల నుండి 150 మంది విద్యార్థులు హాజరు కాగా , అందరూ 150 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం ఎంతో గర్వకారణం. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వంద శాతం ఫలితాన్ని సాధించడం పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ విజయం విద్యార్థుల కష్టంతో పాటు, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి సాధించిన గొప్ప ఫలితం. వెల్దుర్తి మండలంలోనే మండల స్థాయి లో 560 మార్కులతో గొట్టిముక్కల అక్షయ మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో 556 మార్కులతో శెట్టి మేఘన రెండవ స్థానంలో, 553,మార్కులతో ★రాగుల లిప్సిక★మూడో స్థానంలో రావడం అలాగే 42మంది విద్యార్థులు500 కు పైగా మార్కులు సాధించడం పాఠశాలకే ఎంతో గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని ఉపయోగించి విద్యార్థులకు సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ప్రత్యేక శ్రద్ధ చూపించడం వల్లే ఈ విజయ గాథ సాధ్యమైంది. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు అవసరమైన సహకారం అందించి ఈ విజయానికి తోడ్పడ్డారు.అని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి విద్యార్థుల అభివృద్ధి కోసం చేసిన కృషి ఫలితమే ఈ 100% ఫలితం. ఇది కేవలం ఫలితం మాత్రమే కాదు, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు బాటలు వేసే గొప్ప ఆరంభం.అని పాఠశాల హెచ్చోడి సాంబయ్య ను అలాగే ఉపాధ్యాయ బృందంను, విద్యార్థినీ విద్యార్థులను గ్రామస్తులు అభినంది స్తున్నారు.







## పేదింటి ఆడబిడ్డకు అండగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు

**వెల్దుర్తి ఏప్రిల్ 29, (సిరి న్యూస్):**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి వెల్దుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ మరోసారి అండగా నిలిచాడు. పెదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక చేయూతను అందించి మానవత్వం చాటుకున్నాడు. గ్రామానికి చెందిన చాకలి భాగ్యమ్మ కూతురు మానస వివాహం సందర్భంగా వెల్దుర్తి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ చేతుల మీదుగా పుస్తె మట్టెలను అందజేశారు. పెళ్లి ఖర్చులతో సతమాతమవుతున్న తన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పెదింటి ఆడబిడ్డ పెళ్లికి తోడుగా నిలిచిన, రంగి కృష్ణ ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రంగి కృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్నము .ఇప్పటివరకు మండల వ్యాప్తంగా15 నుండి 20 నిరుపేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు పుస్తె మట్టలను పంపిణీ చేశామన్నారు. రానున్న రోజుల్లో తన వంతు కృషిగా పేదింటి ఆడబిడ్డ పెళ్లిలకు సహాయం చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వాంచు శేఖర్,బిఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, ఆంజనేయులు, యేసయ్య, రాజు, రమేష్, శ్రీకాంత్ తదితరులు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## తాసిల్దార్ గారు 1421 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడండి

- అసైన్డ్ ల్యాండ్ లో పలకలు పాతినా... చర్యలు శూన్యం...
- బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్ డిమాండ్.

**రామాయంపేట, ఏప్రిల్ 28 (సిరి న్యూస్)**



రామాయంపేట మున్సిపాలిటీ పరిధి 1421 సర్వే నెంబర్ లో ఎన్ హెచ్ 44 కి విస్తరించి వందల ఎకరాల కు పైగా ప్రభుత్వ భూమి ఉందనీ, అయితే ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకొని చుట్టూ పలకలు ఫాతినా, రెవెన్యూ అధికారులు చూడ నట్లుగా వ్యవహరించడం శోచనీయమని బిజెపి కౌన్సిలర్ శంకర్ గౌడ్ విమర్శించారు. భవిష్యత్తులో ప్రజల అవసరాలకు మరియు ప్రభుత్వ అవసరాలకు వినియోగించడానికి ఈ భూమి ఉపయోగపడుతుందని తెలిపారు. భూములలో నే డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు, స్టేడియం మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్★ నిర్మాణాల కోసం ప్రభుత్వం వినియోగించు కుందనీ ఆయన గుర్తు చేశారు.కానీ కొందరు రాజకీయ నాయకుల అండతో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారనీ ,1421లో వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న భూమి పట్టణానికి ఆనుకొని ఉండటంతో కోట్ల రూపాయలు విలువచేసే భూములను పలుచోట్ల రాత్రికి రాత్రి చదును చేసి కబ్జాలు చేస్తున్నట్టు స్థానిక నుండి సమాచారం అందుతుందన్నారు పట్టణంలోని అయ్యప్ప గుడి వద్ద 1421 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి కబ్జా చేయగా, ఇటీవల సిరి దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చిందని శంకర్ గౌడ్ గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులు దురాక్రమనకు గురవుతున్నాయని, పత్రికల్లో వచ్చి నెల రోజులు దాటుతున్న చర్యలు తీసుకోవాల్సిన తాసిల్దార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు అన్నారు.నెల రోజులు ఐతున్న రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటలేరు...ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత MRO అధికారి, కలెక్టర్ వెంటనే స్పందించి భూమిని ఆధీనంలోకి తీసుకొని, కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు

## రామాయంపేట లో విద్యార్థులకు సైబర్, డ్రగ్స్పై అవగాహన

- సైబర్ నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం.
- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత సహకారం అవసరం.
- సైబర్, డ్రగ్స్పై పోరులో విద్యార్థులే ముందుండాలి.
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ వెల్లడి.

**రామాయంపేట, ఏప్రిల్ 29(సిరి న్యూస్)**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణ పరిధిలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్, డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ–మెయిల్స్, లింక్లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్లైన్కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాప్తి పెరుగుతోందని అన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. డ్రగ్స్కు అలవాటు పడితే విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు ప్రమాదంలో పడతాయని తెలిపారు. చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా, తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు ప్రచారాలు, అసభ్యకర పోస్టులు, నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమానాస్పద సంఘటనలు గమనించినా, మత్తు పదార్థాల విక్రయాలపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు.కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐలు బాలరాజు, రాజేష్, సృజన ,అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయములో ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు

**రామాయంపేట, ఏప్రిల్ 29(సిరి న్యూస్)**







రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయి లో మొదటి స్థానంలో మార్కులు సాధించింది. డి.సిరివెన్నెల 586 మార్కులు, మహతి 585 మార్కులు, వుడెం కార్తీక్ 510 మార్కులు సాధించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల తరఫున విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు , సహకరించిన వారికి ఉపాధ్యాయ బృందానికి, ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ విధంగా జిల్లా స్థాయిలో నిలవడం విశేషం.కృషి, పట్టుదల వల్ల సమయ స్ఫూర్తితో చదవడం ,పరీక్షలు రాయడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని చేరామని దీనికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని విద్యార్థినులు మాట్లాడుతూ తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ వాసవి జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల యజమాన్యం విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ఖచ్చితమైన సమాచారం సేకరణపై దృష్టి పెట్టాలి

• మున్సిపల్ కమిషనర్ దశరథ

**గుమ్మడిదల, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**




గుమ్మడిదల మండల పరిధిలోని దొమడుగులోని పుల్లారెడ్డి ఫార్మసీ ఇన్‌స్టిట్యూట్ వేదికగా మూడు రోజుల పాటు నిర్వహించిన భారత జనగణన మొదటి దశ శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. ఏప్రిల్ 27 నుంచి 29 వరకు మూడు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లుకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సెన్సస్ ఇంచార్జ్ ఆఫీసర్, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ మాట్లాడుతూ దేశాభివృద్ధి ప్రణాళికలకు జనగణన ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. జనాభా, జీవన ప్రమాణాలు, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా ప్రభుత్వ విధానాలు రూపొందించబడతాయని తెలిపారు. అందుకే ప్రతి ఎన్యూమరేటర్ తన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి ఖచ్చితమైన, నిష్పక్షపాతమైన వివరాలను సేకరించాలని సూచించారు. ఇళ్ల జాబితా ప్రక్రియలో ప్రతి ఇంటిని పూర్తిగా కవర్ చేయడం అత్యంత ముఖ్యమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమాచారాన్ని నమోదు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల జనగణన మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని, అందుకోసం మొబైల్ యాప్ వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులు ప్రసాద్, రామచంద్రారెడ్డి లు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్, మొబైల్ యాప్ వినియోగం, డేటా ఎంట్రీ విధానం, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలపై ప్రాక్టికల్ గా మార్గదర్శకాలు అందించారు. శిక్షణార్థులు కూడా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జనగణన కార్యక్రమంలో గుమ్మడిదల మండలం రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# కాలుష్యానికి గురిచేస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటాం

• పర్యావరణ పరిరక్షణలో రాజీ ఉండదు
• దోమడుగు నల్లకుంట చెరువును సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**గుమ్మడిదల రూరల్, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు నల్లకుంట చెరువు కాలుష్య పరిస్థితిని ప్రత్యక్షంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు చెరువును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే నీటి వనరులు కాలుష్యానికి గురికావడం చాలా బాధాకరం అన్నారు. నల్లకుంట చెరువులో పేరుకుపోయిన కాలుష్యాన్ని పూర్తిగా తొలగించేందుకు తక్షణ చర్యలు చేపడతామన్నారు. చెరువును శుభ్రపరిచి, అందంగా తీర్చిదిద్దుతూ మినీ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలు విశ్రాంతి తీసుకునేలా ఆరోగ్యకర వాతావరణాన్ని అందించేలా సౌకర్యాలు కల్పించడమే మా లక్ష్యం అన్నారు. చెరువును కాలుష్యానికి గురిచేస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే క్షమించేది లేదన్నారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య రెడ్డి, వార్డు కౌన్సిలర్లు గిద్దె విజయలక్ష్మి, రాజశేఖర్, రాజి రెడ్డి, కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, రమేష్,కమిటీ కన్వీనర్ మంగయ్యతో పాటు నాయకులు శేఖర్, వెంకట్రాం రెడ్డి, హుస్సేన్, సత్యనారాయణ, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

• వేసవిలో తాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి
• సాదా బైనామా, ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ వేగవంతం
• పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..
• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**




సబ్ డివిజనల్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలకు అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నిరంతర సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే ప్రజలు 1916 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వేసవి నేపథ్యంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, మున్సిపాలిటీలు మరియు రహదారుల వెంబడి పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాదా బైనామా దరఖాస్తులు, జనన, మరణ మరియు ఫ్యామిలీ మెంబర్స్ ధృవీకరణ పత్రాల జారీలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి అధికారి వారానికి కనీసం రెండుసార్లు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి తనిఖీలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి డీపీవోగా మల్లారెడ్డి !



• రెగ్యులర్ డీపీవో లేక పంచాయతీలో పేరుకుపోయిన సమస్యలు
• సిరి వరుసక థనాలతో చలనం
• ఎట్ట కేలకురెగ్యులర్ డీపీవో నియామకం

**సంగారెడ్డి, ఏప్రిల్ 29(సిరిన్యూస్ ):**

సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా ఎ.మల్లారెడ్డి నియామకం అయ్యారు. ఇక్కడ డీపీవోగా పనిచేసిన సాయిబాబా పంచాయతీ ఎన్నికలకు ముందు బదిలీ కావడంతో ఇంచార్జి బాధ్యతలను జడ్పీ సీఈవోకు అప్పగించారు. అప్పటినుండి ఇప్పటి వరకు రెగ్యులర్ డీపీవోను నియమించక పోవడంతో గ్రామ పంచాయతీ పాలన అస్తవ్యస్థం అయింది. కాగా ఎట్టకేలకు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజనల్ పంచాయతీ అధికారి మల్లారెడ్డిని సంగారెడ్డి డీపీవోగా నియమిస్తూ ప్రభుత్వం బదిలీ చేసింది. ఇలావుండగా జిల్లాలో రెగ్యులర్ డీపీవో లేకపోవడంతో గ్రామ పంచాయతీలలో పాలనా వ్యవస్థ గందరగోళంగా మారింది. పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెల్లడించడానికి, పంచాయతీలలో చేపట్టాల్సిన పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇంచార్జిగా ఉన్న జడ్పీ సీఈవో తన కార్యాలయంలోనే బాధ్యతలు నిర్వహించడంతో డీపీవో కార్యాలయం ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఇదే విషయాలను సిరి దినపత్రిక పలు కథనాలను ప్రచురించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన రెగ్యులరైజేషన్ విషయంలో రెగ్యులర్ డీపీవో లేకపోవడంతో వారి ఫైల్ పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ సందర్భంలోనే ఒక పంచాయతీ కార్యదర్శి మృతి చెందడంతో రెగ్యులర్ కాకపోవడంతో అతనికి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఉద్యోగం పొందలేక పోయారు. ఈ విషయంలో సిరి దినపత్రిక వరుస కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే. ఇదంతా రెగ్యులర్ డీపీవో లేకపోవడం వల్లనే సమస్యలు ఉత్పన్నమైన విషయాన్ని సిరి వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు రెగ్యులర్ డీపీవోగా మల్లారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


ఈ పాపం ఎవరిది !?

రెగ్యులర్ డీపీవో లేక పంచాయతీ పాలన అస్తవ్యస్థం

కలెక్టరమ్మా.. కనికరించమ్మా!

• అధికారుల నిర్లక్ష్యానికి కార్యదర్శి కుటుంబం బలి
• ఆ కుటుంబానికి దిక్కెవరు ?
• కలెక్టర్ వద్ద ఆగిపోయిన రెగ్యులరైజ్ ఫైల్
• రెగ్యులర్ కాలేక వందలాది జూనియర్ కార్యదర్శుల ఎదురుచూపులు

రాజశేఖర్ కు అన్యాయం అధికారులు పాపమే...


గ్రామపంచాయతీ కార్యాలయం

బోసిపోతున్న జిల్లా పంచాయతీ కార్యాలయం!

నెలల తరబడిగా రెగ్యులర్ డీపీవో కరువు

• ఇంచార్జి వ్యవస్థతో అతలాకుతలం
• జిల్లా కార్యాలయంలో కనిపించని అధికారులు
• అస్తవ్యస్తంగా మారిన పంచాయతీలు
• కార్యదర్శుల గోడు వినేదెవరు ?
• రెగ్యులర్ కాలేక జూనియర్ కార్యదర్శుల ఎదురుచూపులు
• మృతి చెందితే రోడ్డున పడుతున్న కుటుంబాలు
• తాజాగా సిర్గాపూర్ మండలంలో ఘటన
• ప్రమోషన్లు రాక కార్యదర్శుల కాలయాపన
• పట్టింపులేని పాలనా యంత్రాంగం

# మెదక్ లో విషాదం

**గుండెపోటుతో మాజీ ఏఎంసి డైరెక్టర్ సతీమణి మృతి**

**అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్ 29(సిరి న్యూస్)**



మెదక్ లో తీవ్ర విషాదం నెలకొంది. మెదక్ పట్టణంలోని పెద్ద బజార్ కు చెందిన వ్యాపారవేత్త,మాజీ మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల మల్లేశం సతీమణి ఉప్పల విజయలక్ష్మి (56)గుండెపోటు తో మృతి చెందారు. ఉప్పల మల్లేశం తమ్ముడు ఉప్పల రాజేష్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావ్ కు అత్యంత సన్నిహితులు కావడంతో బుధవారం మెదక్ పట్టణంలో జరిగిన విజయ లక్ష్మి అంత్యక్రియల్లో పాల్గొని తమ ప్రగాడ సంతాపం తెలియజేశారు. ఉప్పల కుటింబికులను ఒదార్చారు. విజయలక్ష్మి కి ఇద్దరు కొడుకులుండగా ఒకరు యూఎస్ లో ఉండగా మరో కొడుకు స్థానికంగా వ్యాపారం చేస్తుంటాడు.ఈ అంత్యక్రియల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు అరుణార్తి వెంకట రమణ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, బొజ్జ పవన్, మహేష్ గౌడ్,కొండ శ్రీను లతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో మండలం 96% శాతం ఉత్తీర్ణత

**చిలిపిచెడ్ ఏప్రిల్ 29,( సిరి న్యూస్ ):**






పదవ తరగతి ఫ లితాల లో మండలంలో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాల నుండి 213 మంది విద్యార్థులు ఉండగా 212 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినారు మండలం 96 శాతం ఫలితాలు సాధించింది . ఈ విజయం విద్యార్థుల పట్టుదల కృషి పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం తల్లిదండ్రుల దీవెనతో సాధించిన గొప్ప ఫలితాలు మండలంలో సోమ్మక్కపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన మణికంఠ గౌడ్ 559/600 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానం ఫైజాబాద్ పాఠశాలకు చెందిన బి అనన్య 550 మార్కులతో టీ ప్రవళిక 549 మార్కులతో మూడవ స్థానం సాధించారు ఎంఈఓ విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణం అని ఆనందం వ్యక్తం చేశారు ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని ఉపయోగించి విద్యార్థులకు సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించడం వల్లే ఈ విజయ సాధ్యమైంది. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు అవసరమైన సహకారం అందించి ఈ విజయానికి తోడ్పడ్డారు అని అన్నారు ఈ ఫలితాలతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు

# పరిశ్రమల అనుమతులకు బ్రేకులు వద్దు

**టీజీ ఐపాస్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, టీజీఐపాస్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఒక కోల్ అప్లికేషన్‌కు అనుమతి మంజూరు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు టీ-ప్రైడ్ పథకం కింద 5 సబ్సిడీ దరఖాస్తులకు ఆమోదం తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ముడి పదార్థాల కేటాయింపుపై కూడా కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, పరిశ్రమల శాఖ జీఎం తుల్జా నాయక్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్లవల్లిలోని ప్రాచీన కోనేరుకు పునర్జీవం

• సుందరీకరణకు న్యూ ల్యాండ్ పరిశ్రమ ముందడుగు

**గుమ్మడిదల ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**



ఎన్నో సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన కోనేరును సుందరీకరించి పునర్జీవం కల్పించేందుకు న్యూ ల్యాండ్ పరిశ్రమ యజమాన్యం ముందుకు రావడం జరిగింది. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ప్రాచీన ఆలయం పక్కన ఉన్న కోనేరు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో భక్తులు ఉపయోగంలో లేకుండా పోయింది. ఈ పరిస్థితిని గుర్తించిన న్యూ ల్యాండ్ పరిశ్రమ యజమాన్యం ఆలయం అభివృద్ధితో పాటు కోనేరును సుందరీకరించే పనులు చేపట్టింది. భక్తులకు అనుకూలంగా, ఆధ్యాత్మిక వాతావరణానికి అనుగుణంగా కోనేరును పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని యజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తూ, స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం చేపడుతున్నట్లు యజమాన్యం రాణా ప్రతాప్, జేమ్స్ తెలిపారు. ఇప్పటికే పరిశ్రమ సహకారంతో కోనేరు శుభ్రపరిచే పనులతో పాటు పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే మరుగుదొడ్ల మరమ్మత్తులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామస్తులు ఈ చర్యలను అభినందిస్తూ, గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, అలాగే పాఠశాల ప్రాంగణంలోని గ్రౌండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉపయోగపడేలా చేయాలని కోరుతున్నారు. గ్రామ అభివృద్ధికి పరిశ్రమలు ముందుకు రావడం ఆదర్శప్రాయమని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోచయ్య కృష్ణారావు, వాసు రావు, కొరివి సురేష్, అశోక్ గౌడ్, రాజశేఖర్, హరిబాబు, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీజిఆర్ఎస్ తూప్రాన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

తూప్రాన్, ఏప్రిల్29(సిరి న్యూస్)



తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ తూప్రాన్ (టీజిఆర్ఎస్) విద్యార్థి నోముల అనిరుద్ పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరి చినట్లు ప్రిన్సిపాల్ సుహాసిని తెలిపారు. స్కూల్ విద్యార్థి అనిరుద్ 600మార్కులకు గాను 574మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారని తెలిపారు.500 లకు పైగా పాఠశాలలో 30మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. మెదక్ పట్టణంలోని పెద్ద బజారు వీధి కి చెందిన లక్ష్మి –శివ కుమార్ దంపతుల కుమారుడైన అనిరుద్ స్కూల్ టాపర్ గా నిలవడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మల్లారెడ్డి

కొండాపూర్,ఏప్రిల్ 29( సిరి న్యూస్):



కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మునిదేవన్ పల్లి గ్రామానికి చెందిన పట్టోళ్ల మల్లారెడ్డి నియమితులయ్యారు. బుధవారం టీజీ ఐఐసీ చైర్ పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక జరిగినట్లు ఆత్మ కమిటీ చైర్పర్సన్ ప్రభు, సదాశి వపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేలు నరసిం హారెడ్డిలు వెల్లడించారు. 25ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా గ్రామ ఉపసర్పంచ్ గా, మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన మల్లారెడ్డికి పార్టీ అధ్యక్షునిగా ఎంపిక అవ్వడంతో శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు వెలువెత్తాయి. నాపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులకు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండల నాయకులు, కార్యకర్తల అందుబాటులో ఉండి జిల్లా,రాష్ట్ర పార్టీ నాయకుల ఆదేశాల అనుసారం పనిచేస్తూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేసీ కాంగ్రెస్ కార్యక ర్తలకు అండగా ఉంటానన్నారు. మండల నాయకుల కార్యకర్తల సమాలోచనలతో ఏకాకృతమై సంఘటితంగా పార్టీ ఐక్యతను చాటి చెప్పేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.

## నాణ్యతమైన విద్యయే ప్రభుత్వ లక్ష్యం

- రామాయంపేట రెసిడెన్షియల్ కళాశాల భవన నిర్మాణానికి రూ. 4.13కోట్లు మంజూరు
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

మెదక్ ప్రతినిధి, ఏప్రిల్29(సిరి న్యూస్)



పేద విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించేందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. రామయంపేట రెసి డెన్షియల్ కళాశాల భవన నిర్మాణం కు గాను రూ 4.13 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రోహిత్ పేర్కొన్నారు. తాను ముఖ్యంగా పేద ప్రజల విద్యార్థులకు నాణ్యమైన విద్య వైద్యం అందిస్తానని ఎన్నో మార్లు చెప్పినట్లు ఆయన తెలిపారు. పేద విద్యార్థుల కు మంచి విద్యను అందించి వారు రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకుంటే ఎంతో పేరు వస్తుందని ఆయన తెలిపారు. ఈ భవన నిర్మాణానికి గాను విధుల మంజూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు చేసిన చేయించినట్లు ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ కు విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గుమ్మడిదల మండలంలో పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు

గుమ్మడిదల, ఏప్రిల్ 29 (సిరి న్యూస్ ):



గుమ్మడిదల మండలంలో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరుస్తూ 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణం మెరుగు పడుతున్నదానికి ఈ ఫలితాలు నిదర్శనంగా నిలిచాయి. మండలంలోని మొత్తం ఏడు ప్రభుత్వ పాఠశాలల నుంచి 312 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 299 మంది ఉత్తీర్ణత సాధించారు. కేవలం 13 మంది మాత్రమే అనుతీర్ణు లైనట్లు మండల విద్యాధికారి పోలీణ తెలిపారు. పాఠశాల వారీగా ఫలితాలు పరిశీలిస్తే గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 మందిలో 78 మంది ఉత్తీర్ణులు, బొంతపల్లి ఉన్నత పాఠశాలలో 68 మందిలో 63 మంది పాస్ కాగ, దోమడుగు పాఠశాలలో 28 మందిలో 25 మంది ఉత్తీర్ణత సాధించగా , అన్నారం పాఠశాలలో 44 మందిలో 40 మంది పాస్ కాగ, కానుకుంట పాఠశాలలో 63 మందిలో 63 మంది ఉత్తీర్ణత, నల్లవల్లి పాఠశాలలో 24 మందిలో 24 మంది ఉత్తీర్ణత, అనంతారం పాఠశాలలో 6 మందిలో 6 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పోలీణ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ముఖ్యంగా మూడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తేజేశ్వరి 565 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించడం జరిగిందని తెలిపారు. విద్యార్థి ప్రతిభకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# బాలల రక్షణ, లింగ సమానత్వంపై అవగాహన

- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు
- పోక్సో చట్టాలపై అప్రమత్తంగా ఉండాలి
- భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి

సంగారెడ్డి, (సిరి న్యూస్):




సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారి ఆదేశానుసారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం జిల్లాలోని ప్రముఖ కంపెనీల్లో బాలల సంక్షేమం, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సదాశివపేటలోని ఎంఆర్ఎఫ్ కంపెనీ, గుమ్మడిదలలోని అనోర ఫార్మా కంపెనీలలో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఈ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా భరోసా కో–ఆర్డినేటర్ దేవలక్ష్మి మాట్లాడుతూ.. సమాజంలో లింగ సమానత్వం అవసరమని, ఆడ, మగ తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ గౌరవ ప్రదంగా నడుచుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య, సామాజిక సమస్యల గురించి వివరించారు. ప్రతి పనిలోనూ మహిళలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరిక ట్టేందుకు పోక్సో చట్టం అత్యంత కీలమని ఆమె పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం నేరం జరిగినప్పుడు సమాచారం తెలిసి కూడా దాచిపెడితే, సెక్షన్ 19 కింద వారు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. అపదలో ఉన్నప్పుడు మహిళలు, బాలలు తక్షణ సహాయం కోసం డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా జిల్లా భరోసా సెంటర్ నంబర్ 8712656773 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదాశి వపేట సీఐ వెంకటేశ్, ఎంఆర్ఎఫ్ అడ్మిన్ పటేల్, అనోర ఫార్మా హెచ్ఆర్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, భరోసా సిబ్బంది మరియు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# తూప్రాన్ గీతా స్కూల్ ఉత్తమ ఫలితాలు

తూప్రాన్ ఏప్రిల్ 29 సిరి న్యూస్



తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు బుధవారం రోజు విడుదలైన పదవ తరగతి ఫలితాలో ఉత్తమ ఫలితాలు సాధించారు కొమిడాల సాయిచరణ్ రెడ్డి (575) పి. రాజేష్ (574) జి. శ్రీజ (574) సుధామహి (571) ఏ. చరణ్k (571) వి.భవ్య (571) బి . వరుణ్ (569) జి. స్ఫూర్తి (568) కే. విఘ్నేశ్ (568) లు అత్యుత్తమ మార్కులు సాధించారు.106 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు కరెస్పాండెంట్ పి.రా మాంజనేయులు తెలిపారుఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి. ఉష డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్ నారాయణ గుప్త భరత్ డాక్టర్ మౌనిక ప్రిన్సిపాల్ అరుణ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

# పంటల మార్పిడి వల్లే ప్రయోజనాలు

- రసాయన ఎరువులతో ఆహారం విషపూరితం
- హరిదాస్ పూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం
- హాజరైన టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జేడీఏ శివప్రసాద్

కొండాపూర్, ఏప్రిల్ 29( సిరి న్యూస్):



పంట మార్పిడితోనే రైతులకు ప్రయోజనాలు చేకూరుతాయని, అధికార రసాయన ఎరువులు, మందులతో తినే ఆహారం విషపూరితంగా మారుతుందని టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. బుధవారం హరిదస్ పూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి జేడీఏ శివప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత, పంట మార్పిడి కలిగే ప్రయోజనాలు, ఎరువుల యాజమాన్యం, సాగునీటి నిర్వహణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటం,మనుషుల ఆరోగ్యానికి మేలు జరుగుతుందాని,అధికంగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల ఆహారం విషపూరితం పప్పు దినుసులను పండించాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేస్తే ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను సమతుల్యంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, దశ లవారీగా సరఫరా కొనసాగుతుందన్నారు. రైతులు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి ఆందోళన చెందవ ద్దన్నారు.ఫర్టిలైజర్ యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ, పంటలకు అవస రమైన ఎరువుల మోతాదులను సులభంగా తెలుసుకునే విధానాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో భూసారాన్ని కాపాడుకుంటూ జీవామృతం, ఘన జీవామృతం వంటి పద్ధతులను వినియోగించాలని సూచిం చారు. ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత, దాని ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు వివరించారు.రైతులు ఎల్లప్పుడూ అధికృత డీలర్ల వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలన్నారు.నకిలీ లేదా లూజ్ కాటన్ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని,నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాలు ప నిచేస్తున్నాయ న్నారు. ప్రభుత ్వం సూచించిన మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సన్న రకాలలో బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638,దొడ్డు రకాలలో ఎంటీయూ 1010, కేఎన్ఎం 118, ఆర్ఎన్ఆర్ 28361, జేజిఎల్ 24423 వరి విత్తనాలనే సాగుతో ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం శాస్త్రవేత్తలు శ్రీదేవి, లతీఫ్ పాషా, డా. గిరిజాదేవి, డా. జి. ప్రతిభ, డా. రవిశంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి,ఏడిఏ వైద్యనాథ్ ఏవో గణేష్, ఏఈవో రవి తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.
- కళాశాల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి- ప్రిన్సిపాల్ హుస్సేన్-
- ఫోన్ ద్వారా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోహిత్ రావు.

రామాయంపేట, ఏప్రిల్ 29(సిరి న్యూస్)



రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి - ప్రిన్సిపాల్ హుస్సేన్

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం మున్సిపల్ పాలకమండలి సభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ప్రస్తుతం కళాశాల హాస్టల్ భవనంలో కొనసాగుతుండటం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కళాశాల శాశ్వత భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ విద్యాసంస్థల అభివృద్ధికి సహకరించాలని, అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కోరారు

### ఫోన్ ద్వారా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోహిత్ రావు.

వేదికపై ఉన్న కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా స్పందిస్తూ.. తక్షణమే ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఫోన్ ద్వారా కళాశాల సమస్యలను వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని కేటాయించి, నిధుల మంజూరుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దేవుని రంజిత్, పుట్టి సందీప్ కుమార్, కొక్కు ప్రవీణ్, చౌదరి చరిత, మద్దెల మాధవి, జర్నలిస్టులు డి.జి. శ్రీనివాస శర్మ, బసన్నపల్లి మల్లేశం, వూడెం దేవరాజు, పటేరీ రాము, తుజాల శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య, ఎమ్మెల్యే పి .ఎస్. రంగ రాజాకిషన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి, కార్యదర్శి పోచమ్మల గణేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, నాయకులు మహమ్మద్ గౌస్, అధ్యాపకులు రవీందర్, నరేష్, దేవరాజు, బుచ్చయ్య, భవాని, ప్రతిమ, వెంకటేశం, భరత్ కుమార్, రాజు, ప్రవీణ్, విజయ్ కుమార్, చంద్రపాల్ తో పాటు పలువురు ఉన్నారు. కాగా సమావేశంలో విజేత లైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలి

**జిల్లా న్యాయమూర్తి ఎ.వీరయ్య**

**ఆసిఫాబాద్ :** జిల్లా న్యాయస్థాన సముదాయంలో కొనసాగుతున్న అండర్ ట్రయల్ కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి ఎ.వీరయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన సముదాయంలో గల కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి– జిల్లా న్యాయ సేవ అధికారి వి. సంకేత్ మిత్ర, జిల్లా కలెక్టర్ కె. హరిత, జూనియర్ సివిల్ జడ్జ్ జె.అనంతలక్ష్మి , ప్రత్యేక సబ్ – జైల్ పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్ లతో కలిసి కేసులకు



సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అండర్ ట్రయల్ కేసులకు సంబంధించి కేసుల సత్వర పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అండర్ ట్రయల్ కేసులలో కక్షిదారుల పరిస్థితి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. చార్జ్ షీట్ వేసిన/వేయని కేసులకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. బెయిల్ మంజూరు అయిన వెంటనే నిర్ణీత నిబంధనలను పాటిస్తూ సంబంధిత వ్యక్తులను విడుదల చేయాలని, అండర్ ట్రియల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన అంటే ఆలోచనకు దారి చూపాలి

**ఎఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె అగస్టీన్**

**చిత్తూరు, ఏప్రిల్ 29 (సిరి న్యూస్)**



మురకంబట్టులోని అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎ ఐ ఎ ం ఎ స్ ఆ ర్) లో మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఫ్యాకల్టీ డెవ ల ప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో "హెల్త్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్‌లో ఎఫెక్టివ్ ఫీడ్‌బ్యాక్ డెలివరీ" అంశంపై నిపుణులు మాట్లాడారు. వైద్య బోధనలో ఆధునిక పద్ధతులు, విద్యార్థుల అభ్యాసం మెరుగుపరచే విధానాలపై వివరించారు. ప్రారంభోత్సవంలో ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. అగస్టీన్ మాట్లాడుతూ, వైద్య విద్యలో బోధన కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా విద్యార్థుల్లో ఆలోచనా విధానాన్ని పెంపొందించడం ముఖ్యమని తెలిపారు. ఎందుకు బోధించాలి, ఎందుకు నేర్చుకోవాలి అన్న విషయాలను లోతుగా అర్థం చేసుకున్నప్పుడే నిజమైన అభ్యాసం సాధ్యమవుతుందని అన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు వైద్య విద్యను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా పాల్గొన్న డాక్టర్ దినేష్, డాక్టర్ లోకేష్‌లు బోధనను ఆసక్తికరంగా, ఫలిత ప్రదంగా మార్చే పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్, ది అపోలో యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందించిన శిక్షణ, పంచుకున్న అనుభవాలు తమ బోధన విధానాలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విష్ణు విద్యార్థులు







- **విష్ణు హై స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత**

**నర్సాపూర్ ఏప్రిల్ 29 , (సిరి న్యూస్):**

పదవ తరగతి ఫలితాలలోవిష్ణు ఉన్నత పాఠశాల నర్సాపూర్ 2025–2026 విద్యా సంవత్సరానికి55 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 55 మందికి 55 మంది విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణత సాధించారు.వి. సంకీర్త్ 574/600వి. గౌతమ్ 569ఎన్. సిరి 564ఎస్. నిశాంత్ రెడ్డి 564కే. భవ శ్రీ 563 మార్కులు సాధించి ఫలితాలలో ముందు నిలిచారు. 55 మంది విద్యార్థులలో 9 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారు. 32 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారు. ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి మాట్లాడుతూ 100 శాతం సాధించడం చాలా సంతోషంగా ఉందని విశ్వనాథ్ ఇతర ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహంతో కృషి పలితంగా ఉత్తమ ఫలితాలు సాధించాము అన్నారు

# మే 1 నుండి 31 వరకు జనన గణన నిర్వహించనున్నాము.

**:ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**

**తిరుపతి ఏప్రిల్ 29 (సిరి న్యూస్)**



ఇంటింటికి వెళ్లి మే1వతేది నుంచి 31వతేది వరకు వద్ద జనన గణన ను నిర్వహించనున్నామని నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. గంగ జాతర నిర్వహణ ఏర్పాట్లు, వేసవిలో త్రాగునీటి లభ్యత, జనన గణన తదితర అంశాలపై ఇంచార్జి కమిషనర్ మీడియా సమావేశం నిర్వహించారు. గంగ జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ నుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పారిశుధ్యం మెరుగ్గా చేపట్టెందుకు మూడు షిఫ్టులలో సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 గంటలు భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు పొంగళ్లు పెట్టుకునేందుకు కూరగాయల మార్కెట్లు అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వర్షాలు వచ్చే వరకు నీరు తగినన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేడి నుండి ఉపశమనం కోసం రెండు మూడు రోజుల్లో కూడళ్ళలో షేడ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపాటు. నీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఫుట్ పాత్ ల ఆక్రమణలు ఎక్కువయ్యాయనే పిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాటిని తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ నెల 30 వరకు స్వీయ గణన నిర్వహించామని, మే 1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జనన గనణ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు సేకరిస్థారని తెలిపారు. అప్పుడు మీ సమాచారాన్ని అందించి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మే 8న సంగారెడ్డిలో మెగా జాబ్ మేళా

- **నిరుద్యోగ యువతకు కొలువుల పండుగ**
- **పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్**
- **యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచన**

**సంగారెడ్డి, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**





జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మే 8వ తేదీన సంగారెడ్డిలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ చాంబర్‌లో స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ మేళా జరుగుతుందని, పలు ప్రముఖ ప్రైవేట్ సంస్థలు ఇందులో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తాయని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన యువతీ యువకులు ముందస్తుగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకుని ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు సరైన ఉపాధి మార్గాలను చూపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా యువజన సేవల అధికారి అఖిలేష్ రెడ్డి, డీఐసీ జీఎం తుల్జా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత వాసులకు మరో కీలక రైల్వే సౌకర్యం

- **ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృషితో తిరుమల ఎక్స్ ప్రెస్ సేవలు గుంతకల్లు వరకు విస్తరణ.**
- **మే 12న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రైలు ప్రారంభోత్సవం.**

**అనంతపురం. ఏప్రిల్ 29 (సిరి న్యూస్)**



అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి ఫలితంగా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కడప – విశాఖపట్నం మధ్య నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) సేవలను గుంతకల్లు వరకు విస్తరించడం జరిగింది. ఈ నిర్ణయం ద్వారా ఇకపై తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లు – విశాఖపట్నం మధ్య సాధారణ షెడ్యూల్ ప్రకారం నడవనుంది. గుంతకల్లు రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు ఈ రైలు బయలుదేరనుంది. ఈ రైలు సేవల విస్తరణ కోసం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రైల్వే మంత్రిత్వ శాఖ, సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి అనంతపురం జిల్లా ప్రజల అవసరాలను వివరించారు. ఆయన కృషి ఫలితంగానే ఈ సేవలను గుంతకల్లు వరకు విస్తరించేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. మే 12న ఈ రైలును గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఈ రైలు సేవలను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు సేవల విస్తరణతో అనంతపురం జిల్లా ప్రజలకు విశాఖపట్నం సహా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగు పడుతుంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, భక్తులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వర్షపు నీటిని సంరక్షించడంతో భూ గర్భ జల మట్టం పెంపు

- **జలధార – జల హారతి కార్యక్రమం కింద నీటి కుంటల నిర్మాణం**
- **వ్యవసాయ ఉద్యాన పంటల పంటల సాగుకు ఊతం**

**తిరుపతి, ఏప్రిల్ 29 (సిరి న్యూస్):**



తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కరకంబాడి గ్రామ పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో జలధార – జలహారతి కార్యక్రమం కింద నీటి సంరక్షణ కుంటల నిర్మాణాలు వారం రోజులుగా జరుగుతోంది. ఈ కార్యక్రమం కింద రేణిగుంట మండలంలో సుమారు రూ.2.27 కోట్లతో 30 పనులు గుర్తించగా ప్రస్తుతం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ 15 పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఇందులో 16 నీటి సంరక్షక కుంటలు, 13 చేపల కుంటలు, మెలికలు తిరిగిన కందకం నిర్మాణ పనులు మంజూరయ్యాయి.

**వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపు**

దొడ్లమిట్ట గ్రామంలో జలధార జలహారతి కార్యక్రమం కింద 30 x 30 వెడల్పు, 2 మీటర్ల లోతు గల నీటి సంరక్షణ కుంట నిర్మాణం జరుగుతోంది. గ్రామం లోని ఉపాధి వేతనదారులతో స్థానికంగా పనులు చేపట్టడం జరిగినది. ఈ పనుల ద్వారా దొడ్లమిట్ట, గొల్లపల్లె, బిసి కాలనీ గ్రామాలలోని బావులు, బోరు బావులు రీఛార్జ్ అవుతాయి. తద్వారా వరి, మామిడి, వేరుశెనగ పంటల తో పాటు మల్లె, రోజా, తులసి వంటి ఉద్యాన పంటలు సాగు చేసి రైతులకు ఆర్థికంగా దోహదపడుతోంది.

**జలధార – జలహారతి పనుల వల్ల మా బోర్లు నీటితో నిండాయి, సాగు నీటికి ఇబ్బంది లేదు: త్యాగరాజు**

దొడ్లమిట్ట గ్రామానికి చెందిన త్యాగరాజు మాట్లాడుతూ తమ గ్రామస్తులు జలధార – జలహారతి కార్యక్రమం కింద నీటి సంరక్షణ కుంటల పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. శేషాచల అడవులలో పడే వర్షపు నీరు ఈ గ్రామం లోని వంకల ద్వారా మల్లెమడుగు ప్రాజెక్టుకు చేరుకుంటుందన్నారు. నీటి సంరక్షణ కుంటలను తవ్వి ఈ నీటిని నిల్వ చేసుకుంటున్నామని, ఈ నీరు భూమిలోకి ఇంకడం వలన చుట్టు పక్కల ప్రాంతాలలోని బోరు బావులలో నీరు పుష్కలంగా పెరుగుతుందన్నారు. ఈ పనులు తాము చేయడం వలన ఈ ప్రాంతం లోని ప్రజలకు, రైతులకు తాగునీటి తో పాటు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. గతంలో 100 రోజులు ఉన్న ఉపాధి హామీ పనులు నేడు 125 రోజులకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పనుల వలన ఉపాధి కోసం వలసలు వెళ్ళకుండా మా గ్రామం లోనే పనులు దొరకడం తో పాటు రోజుకు రూ.305/– లు వేతనంగా పొందడం మాకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు.

**స్వగ్రామంలోనే ఉపాధి దొరకడం వల్ల పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని చూసుకుంటున్నాం: అరుణ**

అదే గ్రామానికి చెందిన అరుణ మాట్లాడుతూ నీటి సంరక్షణ కుంటల పనులు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం తో పాటు వ్యవసాయానికి కూడా నీరు అందుతోందన్నారు. ఈ నీటి పై ఆధారపడి వరి, మామిడి, వేరుశెనగ లాంటి పంటలు పండిస్తున్నామన్నారు. మా గ్రామం లోనే ఉపాధి దొరకడం తో వలస వెళ్ళే పని లేదని, ఆదాయం సమకూర్చుకోవడంతో పాటు ఇంటి వద్దనే ఉంటూ తమ పిల్లలను చదివించుకుంటూ కుటుంబ సంరక్షణ చూసుకుంటున్నామన్నారు. ఈ పనుల ద్వారా తమ ఆవులు, మేకలు, గొర్రెలకు దాహార్తి తీరుతోందని, ఈ పథకం ద్వారా తమ లాంటి వారికి ఉపాధి కల్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.